జనవాహిని
ప్రతిక్షణం ప్రజలపక్షం


## దాడిఫర్ కృష్ణ టీవీ5 అనిల్ పెజర్నలిస్టు ఫోటోగ్రా డీఎస్యుపై చర్యలు తీసుకోవాలి - ఎచేసిన వారి ీ. డిమాండ్ఎజిల్లా అధ్యక్షులు ఎస్.యండి.ర



నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 జనవాహిణి న్యూస్ :- అనంతపురం జిల్లా రాప్తాడు మండలం సిద్ధం సభ కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ పై రెచ్చిపోయిన వైసీపీ అల్లరి మూకలు దాడి. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ,ఒక్కసారిగా వందల మంది వైసీపీ అల్లరి మూకలు కృష్ణ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసుల సమక్షంలో ఇంత జరిగిన ఒక్కరు కూడా అడ్డుకోకపోవడం గమనార్హం. తీవ్రంగా గాయపడిన కృష్ణను అనంతపురం పావని ఆసుపత్రికి తరలింపు. ఈ సందర్భంగా పీడీఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్.యండి.రఫీ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ రాప్తాడు లో నిర్వహించిన సిద్ధం సభలో ఏబీఎన్ జిల్లా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత నాలుగు సంవత్సరాలు కాలంలో జర్నలిస్టులపై అనేక రూపాల్లో దాడులు చేస్తూ వైసిపి కార్యకర్తలు వైసిపి నాయకులు రాజ్యాంగంలో ఉన్న స్వేచ్ఛ హక్కును పత్రికా స్వేచ్ఛను కుంగలో తొక్కేటువంటి ప్రయత్నం చేస్తున్నారు. ఎవరైనా ప్రభుత్వం చేస్తున్న తప్పుల్ని ఎత్తి చూపిన,చేస్తున్న తప్పులు గురించి మాట్లాడిన,స్వేచ్ఛగా వార్త రాసిన వారిపై వారి కుటుంబ సభ్యులపై దాడి చేయడం వైసిపి నాయకులకు ఆనవాయితీగా మారింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఉన్న కవులు మేధావులు విద్యావేత్తలు పత్రిక విలేకరులు వివిధ రాజకీయ నాయకులు స్పందించి వాక్ స్వతంత్రం కోసం పోరాటం చేయాలని సందర్భంగా కోరడం జరిగింది. అదేవిధంగా ఫోటోగ్రాఫర్ కృష్ణ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది,లేనిపక్షంలో రేపటి నుంచి జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది.

## వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణం... ఎపియుడబ్లుజె.




నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 19 జనవాహిణి న్యూస్ :- వైసీపీ సిద్ధం సభలో ఏబియన్ ఫోటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం దారుణమని ఎపియుడబ్లుజె నాయకులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ఎపియుడబ్లుజె నాయకులు శ్రీనివాస్ సెంటర్ యందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాంసుంధర్ లాల్,జిల్లా అధ్యక్షులు సూర్య మధు,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు,కార్యదర్శి ఉస్మాన్ భాష,సీనియర్ పాత్రికేయులు జనార్ధన్ రెడ్డి,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం రాప్తాడులో జరిగిన వైసీపీ సిద్ధం సభలో కవరేజ్ కు వెళ్లిన ఏబియన్ విలేఖరి (ఫోటోగ్రాఫర్) కృష్ణపై కొంతమంది వైసీపీ కార్యకర్తలు అమానుషంగా దాడి చేయడం దారుణమని,ఈ దాడి పత్రికా స్వేచ్ఛను కాల రాస్తుందని,చట్టాన్ని తమ చేతిలో తీసుకొని విలేకరిపై అమానుషంగా దాడి చేయడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకి ఒక వారధి వలె ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేసే విలేకరులపై ఇలాంటి దాడులు చాలా దారుణమని,రాను రాను రాష్ట్రంలో విలేకరులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో అనేకచోట్ల జర్నలిస్టులపై (ఎలక్ట్రానిక్,పత్రికా మీడియా మిత్రులపై) దౌర్జన్యలు,దాడులు జరుగుతున్నాయని వీటిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా వాటిని సమర్థిస్తుందని మండిపడ్డారు. వైసీపీ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ఒక మీడియా అధిపతి అని,2019 ఎన్నికలలో ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మిత్రులు ఎంతో కష్టపడే కదా వైసీపీ పార్టీని గెలిపించారని,ఆ విషయం వైసీపీ నాయకులు మర్చిపోయినట్టు ఉన్నారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల నాయకులకు,కార్యకర్తలకు పెద్ద పెద్ద ఎలక్ట్రానిక్ మీడియా,ప్రింట్ మీడియా యాజమాన్యాలపై ఏమైనా ఇబ్బందులు,అభ్యంతరాలుంటే ఆయా యాజమాన్యాలపై వారి ప్రతాపం చూపించుకోవాలి కానీ విలేఖరులపై దాడులు చేయడం దారుణమన్నారు. ఎవరి మీదనో ఉన్న కోపాన్ని,ద్వేషాన్ని రేక్కడితే కానీ డొక్కాడని వారిపై పొట్టకూటి కోసం,కుటుంబ పోషణ కోసం ఎంతో కొంత జీతం తీసుకుని మీడియా తరపున సమాజ మార్పు కోసం తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తున్న విలేకరులపై దాడి చేయడం చాలా అమానుషమని,కావున విలేకరులపై ఇలాంటి దాడులు పునరావృత్తం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు అధికారులు విలేకరులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఇన్చార్జ్మురళి,అనుములశ్రీనివాసులు,సాయి,ప్రదీప్,రాజశేఖర్, పరదేశి సుబ్బయ్య తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.




## భారతదేశ అరుదైన పురస్కారం అందుకున్న సామాజిక కార్యకర్త పుట్టిభాస్కర్




పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- హైదరాబాదులోని తెలంగాణ సరస్వతి పరిషత్ భవనంలో మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఇండియన్ హానరబుల్ అవార్డ్స్ 2024. వివిధ రంగాలలో సేవా రంగ కార్యక్రమాలు చేసిన వారికి అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. మయూరి ఆర్ట్స్ సంస్థ అధినేత మయూరి రాధ ఆధ్వర్యంలో అవార్డ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బింగి.నరేందర్ గౌడ్ , ట వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధినేత ఊమరియు దత్తు డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్. ఆధ్వర్యంలో పుట్టి భాస్కర్ కి. భారతదేశం గౌరవ పురస్కారాన్ని అందుకోవడం జరిగింది మహాత్మ జ్యోతిబాపూలే ,సావిత్రిబాయి పూలే ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. స్వామి వివేకానంద, తలపెట్టిన సేవా కార్యక్రమాలు పూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తానని సామాజిక ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని పుట్టి భాస్కర్ తెలియజేసినారు. ఈ అవార్డుకు సహకరించిన మయూరి సంస్థ అధినేత్రి మయూరి రాధా దత్తుసిర్,బింగి నరేందర్ గౌడ్ ,డాక్టర్ ఎర్పుల శ్రీనివాస్ అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

## తుక్కుగూడ జనజాతర బహిరంగ సభకు భారీ ఎత్తున బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు - జిన్నారం మండల ఎంపిపి రవీందర్ గౌడ్



పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం జిన్నారం మండలం వివిధ గ్రామల నుండి తుక్కుగూడలో జన జాతర భారీ బహిరంగ సభకు జిన్నారం మండలం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు భారీ బస్సు ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ బస్సు ర్యాలీని ఎంపిపి రవీందర్ గౌడ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొడకంచి గ్రామంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజారంజక మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో మెజారిటీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు. మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ జెండా కింద ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, మాజీ సర్పంచ్ శివరాజ్ ,మాజీ ఉపసర్పంచ్ రమేష్ ,రాజు గౌడ్, సత్యనారాయణ ,మహేందర్ రెడ్డి ,నర్సింగ్ రావు, భూమని వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## మహమ్మదాబాద్ మండలంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి



జనవాహిని న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 05 :- జగ్జీవన్ జయంతిసందర్భంగా ఆయన విగ్రహానికి పూల దండ వేసి అయిన సమసమాజంలో ప్రతి భారతీయుడు అంటే అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త,స్వతంత్ర సమర యోధుడు ఈ కార్యక్రమంలోరాములు,మాజీ యంపిపి శాంతిరంగ్య,మాజీ యంపిటిసిలు అక్బర్ వేణు గౌడ్,మాజీ సర్పంచ్ వేంకట్ రేడ్డి,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి,ఈ పవన్ కుమార్ నేషనల్ అంబేద్కర్ అవార్డు గ్రహిత అనంతయ్య జనార్ధన్అని గోపాల్,కె.నాగయ్య,కృష్ణయ్య,వెంకటయ్య,పత్తి గోపల్,దస్తయ్య,హన్మయ్యతదితరులు ఇటి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జిన్నారం గ్రామ యువనేత ముదిరాజ్ ముద్దుబిడ్డ కావలి రోహిత్ కు జన్మదిన శుభాకాంక్షలు





▪ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న యువజన సంఘాలు మిత్రులు కుటుంబ సభ్యులు

పటాన్చెరు జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ :- సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామం యువనేత కావలి రోహిత్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా కావలి రోహిత్ కు కుటుంబ సభ్యులు కావలి బిక్షపతి తాతయ్య కావలి శ్రీనివాస్ రాణి అమ్మానాన్న స్వప్న మోహన్ బాబాయ్ పిన్ని తమ్ముడు యశ్వంత్ చెల్లెల్లు నిహారిక సాయి కీర్తన పల్లవి ప్రణవి కుటుంబ సభ్యులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో మంచి విద్య బోధనతో అన్ని రంగాల్లో రాణిస్తూ క్రీడారంగం ఇలా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని మా అందరి పేరు నిలబడతావని ఆ భగవంతుని వేడుకుంటూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు మిత్రులు తమ యువసేన సభ్యులు శ్రేయోభిలాషులు యువజన సంఘాలు బంధుమిత్రులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ఘనంగాబాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు




నాగుల్ కర్నూల్ ఏప్రిల్ 5 జనవాహిని న్యూస్ ప్రతినిధి జంగయ్య :- నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజిపేట మండలం మరికల్ గ్రామ పరిధిలో ఈరోజు డాక్టర్ .శివరాజ్ ప్రత్యేక అధికారి అధ్యక్షతన మరికల్ గ్రామపంచాయతీ లో ప్రత్యేక సమావేశం నిర్వహించి డాక్టర్. బాబు జగ్జివం రావు జయంతి సందర్భంగా ఫొటో కు పూలదండ వేసి మరికల్ మరియు మన్య నాయక్ తండా గ్రామపంచాయతీలలో మంచినీటి సమస్య గురించి చర్చించి వేసవిలో సమస్యలు రాకుండా చేపట్టబోయే పనుల గురించి ప్లాన్ చేయడం ,విద్యుత్, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ఉపాధి హామీ శానిటేషన్ శుభ్రత పారిశుద్ధ్యత గురించి చర్చించడం జరిగింది.ఇట్టి సమావేశంలో ప్రత్యేకాధికారి డాక్టర.శివరాజ్ మరియుపంచాయతి కార్యదర్శులు యాదయ్య, శివశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు,మిషన్ భగీరథ అధికారులు ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందివిద్యుత్తు లైన్ మెన్హో పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రావ్ జయంతి బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



జనవాహిని న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 05 :- మహబూబ్నగర్ జిల్లా కేంద్రం తెలంగాణ చౌరస్తా యందు బాబూ జగ్జీవన్ రామ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజేపీ అభ్యర్థి అరుణమ్మ. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ తెలంగాణ సర్కిల్ లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ సంస్కర్తగా, సమతావాది ప్రజా నాయకుడిగా భారత మాజీ ఉప ప్రధానిగా దేశానికి ఎంతో సేవలందించినారు ఎటువంటి కల్మషం లేని రాజకీయవేత్తగా కులమత బేధాలు లేకుండా అంతా ఒక్కటే అనే సిద్ధాంతంతో ఈయన పని చేశారు కావునఅయన సేవలను స్మరించుకున్నారు.

